02ATP27_02ATP27.qxd 08-02-2025 PM 10:26 Page 1



# ఘనంగా ప్రాకారోత్సవం

హిందూపురం ఫిబ్రవరి 08 ప్రభాతవార్త



ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు మొదట స్వామివారికి అభిషేకాల అనంతరం వివిధ పుష్పాలతో అలంకరించి అర్చనలు నిర్వహించారు భూదేవి సమేత వెంకటరమణ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భగీరథ నవీన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి కృషి చేయండి



ముస్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ ను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని హిందూపురం ముస్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ ను పలువురు కలిసి తెలియజేశారు హిందూపురం నింకంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వినాయక యువజన సంఘం కమిటీ సభ్యులు శనివారం ముస్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హిందూపురం హోల్సేల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందూపురం ముస్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో హోల్ సేల్ మర్చంట్ వ్యాపారాలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు సంబరాలు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నాయకులు

ఢిల్లీలో బీజేపీ గెలుపుపై హిందూపురం పట్టణంలోని కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో కూటమి నాయకుడు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా ముస్సిపల్ చైర్మన్ రమేష్, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాములు అవినీతి తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు ఢిల్లీ ప్రజలు బిజెపి అధికారంలోకి వస్తే మంచి జరుగుతుందని నమ్మి బీజేపీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు బిజెపి సర్కారు లో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మేలుకుర్తి హరి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమరదేవేంద్ర, లేపాక్షి చిలమత్తూరు మండలాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

కంబదూరు , ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

మండలం పరి షత్ కార్యాలయం ఆవరణలో అధికారు లు 17 వ విడత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పను లపై శనివారం సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిడి సలీం భాష, అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి హాజరయ్యా రు. 2023 నుంచి 2024 వరకు ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ శాఖలో మొత్తం 8 కోట్ల కోట్ల వ్యయంతో చేపట్టిన పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో పలు అవకతవకలను గుర్తించిన అధికారులు మండలంలోని 12 గ్రామ పంచాయతీల కు సంబంధించి రూ. 4లక్షల రెండు వేల రూపాయిలు రికవరీకి ఆదేశించినట్లు సామాజిక తనిఖీ అధికారులు తెలియజేశారు. అయితే ప్రజలు ఎవరు హాజరు కాకపోవడంతో అధికారులతోనే సామాజిక తనిఖీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీడి రమేష్ నాయక్ , ఏవో తిప్పయ్య, ఏ వివో పరమేష్ , ఏపీవో సుజాత ఉపాధి హామీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌ను సన్మానించిన వైసిపి నేతలు

బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



కన్వీనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని. పాలవెంకటాపురం గ్రామం నందు వై ఎస్ ఆర్ సి పి మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖరరెడ్డిని తనస్వగృహం నందు మండల వైసిపి. నాయకులు మాజీ కైతంనంఘం అధ్యక్షుడు గోపాలరెడ్డి అయ్యాన్న.ఈశ్వర్ రెడ్డి.నాగిరెడ్డిపల్లి గోవిందుబ్రహ్మ సముద్రం వైస్ సర్పంచ్ కొల్లాప్ప నాగరాజు శివన్న ఆనంద తదితరులు పాల్గొనీ సాలువ పూలహారంతో సన్మానించారు.

# నేడు శివరాత్రి ఉత్సవాలపై సమావేశం

లేపాక్షి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీదుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు శివరాత్రి ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి గ్రామ పెద్దలు, ప్రజలు హాజరు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణంనరామానందన్, ఇఒ నరసింహమూర్తి తెలిపారు. ఈ నెల 25 నుండి మార్చి 1వతేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల ఏర్పాటుపై గ్రామస్తులు, పెద్దలు హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని వారు తెలిపారు.

# మౌలిక సదుపాయాలు కల్పించండి

## చైర్మన్‌ను కోరిన ప్రజలు



రమేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

హిందూపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పట్టణంలోని మోడల్ కాలనీలో నెలకొన్న నీటి సమస్యలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు సమస్యలను పరిష్కరించాలని ముస్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ ను శనివారం స్థానికులు కోరారు. దీనిపై చైర్మన్ రమేష్ స్పందిస్తూ ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, మోడల్ కాలనీ కి సంబంధించిన సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎన్.వి.రామాంజనేయులు, ప్రవీణ్, అయూబ్, నాగేష్, చలపతి, రవి, సనావుల్లా, గంగాధరప్ప, ఆది, శ్రీనివాసులు, ఆశాబి, వెంకటేష్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకోడిరంగనాథస్వామి జ్యోతుల ఉత్సవం

## -ఘనంగా స్వామివారి కళ్యాణోత్సవం



జ్యోతులు మోస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని సిరివరం గ్రామం లో వెలసిన శ్రీకోడిరంగనాథ స్వామి 20వ వార్షికోత్సవం సందర్భంగా జ్యోతుల ఉత్సవం భక్తజన సందోహం నడుమ శనివారం ఘనంగా జరిగింది. ఉదయం శ్రీరంగనాథ స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించా రు. అనంతరం కలశ స్థాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వామివారికి ఆగమ శాస్త్ర ప్రకారం హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు మహామంగళహారతి అనంతరం ప్రసాద వినియోగం గావించారు. అదేవిధంగా ఉపవాసదీక్షలో మహిళలు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. అందంగా అలంకరించిన జ్యోతులను గ్రామ పురవీధుల గుండా ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చా రు. స్వామివారికి జ్యోతులను సమర్పించిన అనంతరం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీకోడిరంగ నాథస్వామి కళ్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం ప్రాకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించనున్న శ్రీకోడిరంగనాథస్వామి బ్రహ్మ రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్ట్ రామచంద్రారావు, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

# చిలమత్తూరులో బిజెపి సంబరాలు

చిలమత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సంబరాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం సాధించడం పట్ల చిలమత్తూరు మండల బిజెపి నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతాపార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల బిజెపి సీనియర్ నాయకులు సి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. జై నరేంద్రమోడి, జైజై నరేంద్రమోడి, నరేంద్రమోడి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు బలాపురం శ్రీనివాసులు, ఎస్. లక్ష్మినారాయణ, బి.మల్లికార్జున, అరుమాకులపల్లి రామచంద్ర, అంపన్న, కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

# బీజేపీ విజయోత్సవ సంబరాలు..

## సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు.

రాయదుర్గం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాయలం నందు శనివారం అసెంబ్లీ కన్వీనర్ హిరోజి రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుంధరదేవి సమక్షంలో సమావేశం ఏర్పాటుచేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అనంతరం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి పట్టణంలోని వినాయక సర్కిల్ నందు బాణాసంచాకాల్చి మిటాయిలు పంచి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రజలు ఎప్పుడు సహయకారిగా ఉంటారని, తెలియజేయడానికి డిల్లీ ఎన్నికలు ఉదాహారణగా చెప్పవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మలర్కర్ శంకర్, అంబాజీరావు, ఎం.తిప్పేస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, గ్రామీణ నాయకులు దేవగిరి, మండల అధ్యక్షుడు ఆంజినేయులు, లింగదహాళ్ ఎర్రిస్వామి, వద్రహోన్నూరు రామాంజి, నాగలాపురం చెన్నమల్లేషప్ప, పట్టణ ఉపాధ్యక్షులు ఆంజినేయులు, ప్రభాకర్, శంకర్, బాస్కర్, నాగరాజు, శ్రీధర్, విజయ్, ఏ.తిప్పేస్వామి, శివానంద, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చింత చెట్టు నుంచి పడి వ్యక్తి మృతి

అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామానపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప(60) చింతమానుఎక్కి చింతకాయలను దులుపుతుండగా కాలుజారిపడి అక్కడిక క్కడే మృతిచెందాడు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోవిందప్ప రామణపల్లి నుంచి కర్ణాటకరాష్ట్రం సమీపంలోని బసవనపల్లికి చింతకాయలు దులపడానికి చింత చెట్టు ఎక్కగా ప్రమాద వశాత్తు కాలుజారి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. శవాన్ని శవ పరీక్ష నిమిత్తం కర్ణాటక రాష్ట్ర పోలీసులు బెంగుళూరుకు తరలించారు. చింతకాయలు దులపడానికి పోయి అకస్మాత్తుగా మృతి చెందడంతోరామణపల్లిలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్.... చంద్రశేఖర్



బీజేపీ చంద్రశేఖర్

మడకశిర ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:

దేశ రాజధాని ఢిల్లీలో అక్కడి ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ బిజెపి కి అవకాశాన్ని ఇవ్వడం పట్ల రాష్ట్ర బీజేపీ తరపున కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. బీహార్‌లో కూడా త్వరలో జరిగే ఎన్నికల్లోను బిజెపి గెలువడం ఖాయమన్నారు. బీజేపీతో పాటు డిల్లీఎన్నికల ప్రచారంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని పార్టీ గెలుపుకు కృషి చేయడం పట్ల అయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ చరిత్రలో అవినీతి మరకలు అంటిపెట్టు కున్న వ్యక్తి కేజ్రీవాల్ ను లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినా, తనకు ప్రజల కన్నా సీఎం పదవే ముఖ్యమని భావించి ఆ పదవిని అంటిపెట్టుకుని ఉన్నారని తెలిపారు. లిక్కర్‌స్కామ్‌తో తెలుగు రాష్ట్రాలకు లింకులు ఉన్నాయి. దీనివల్ల ఢిల్లీ ఎన్నికల్లో ప్రభావం చూపిందని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లి వచ్చిన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ను ప్రజలు తిరస్కరించారన్నారు.కాంగ్రెస్‌పార్టీ ఒకఖాతానుకూడా తెరవలేకపోయిందని లీడర్ ఆఫ్ అపోజిషన్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. ఓటమికి నైతిక బాధ్యత వహించి రాహుల్ గాంధీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే అహంకారపూరితమైన, అవినీతిమయమైన పార్టీ ఆప్ పార్టీ ని ప్రజలు తిరస్కరించారన్నారు. కుంభమేళాపై అవహేళన చేస్తూ మాట్లాడిన ఆప్‌పార్టీ దేశ రాజకీయాల్లో ఆప్ మునిగిపోయే నావా గా అభివర్ణించారు. ఈసందర్భంగా ప్రధానినరేంద్రమోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రేపు ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలుఢిల్లీలో సోమవారం కొత్త ప్రభుత్వం ఏర్పడనున్న తరుణంలో మడకసిరాలో విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరుగుతుందని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. కావున కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.

# సరస్వతి మాత దీవించు తల్లి

అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సర్వసతి పూజను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి బిసి బాలుర వసతి గృహంలో సరస్వతి పూజ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డెన్ సికిందర్ బాషా మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి ఏడాదిపాటు చదువుకున్నారని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి సరస్వతి మాత దీవెనలు మీకు అవసరమని తప్పకుండా సరస్వతి మాత ఆశీస్సులు ఉండాలని సరస్వతి మాతను కోరుకున్నారు. విద్యార్థులు మీ తల్లిదండ్రులు ఎంతో ఆశపడి హాస్టల్‌లో చేర్పించి విద్యను నేర్చుకుంటున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా తల్లిదండ్రులతోపాటు గురువులకు గ్రామానికి, మంచి పేరు తెచ్చే విధంగా మంచి ఫలితాలు తెచ్చే విధంగా ఉండాలన్నారు. దేవుని ఆశీస్సులతోపాటు మీ శ్రమ కూడా ఉండాలన్నారు.

# ఎర్రకోటపై కాషాయం జండా రెపరెపలంటూ సంబరాలు

## వేడుకల్లో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టిడిపి టౌన్ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్.

గోరంట్ల ఫిబ్రవరి 8 ప్రభాత వార్త



సంబరాల్లో పాల్గొన్న కూటమినేతలు.



కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం.

ఢిల్లీ గడ్డపై ఎన్నో ఏళ్ల చిరకాల కోరిక నెరవేరిందని ఎర్ర కోటపై కాషాయం జెండా ఎగుర వేశామని హర్షం వ్యక్తం చేస్తూ గోరంట మండల కేంద్రంలో కూటమి నేతల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. గోరంట్ల పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం కూడలిలో గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి గెలుపు పై బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ నేతృత్వంలో సంబరాలు నిర్వహించారు.గోరంట్ల మండల కేంద్రంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలతో గెలుపొందనంపై కూటమినేతలు గోరంట్ల పట్టణ నడిబొడ్డున పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంచుతూ భారత్ మాతాకీ జై నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో హోరెత్తించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, పెనుగొండ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ జిఎం శేఖర్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు కూటమినేతల నేతృతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని సురక్షితంగా కాపాడే ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని ప్రపంచ ఫటప్ పైన మోడీ ఒక బాహుబలి లా నిలిచాడని దేశ రాజధాని ఢిల్లీ జనం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకున్నారని అందుకు నిదర్శనమే అత్యధిక మెజార్టీ సీట్లతో బీజేపీ గెలవడం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వడల చంద్రశేఖర్ రెడ్డి, జెకె జగన్మోహన్, పూల గంగాధర్, లక్ష్మీ దేవమ్మ, ముంతాజమ్మ, నాగమణి, గాజుల రమేష్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, గుంటిపల్లి ఈశ్వరయ్య, మరువపల్లి వెంకట రంగారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్ ఖాన్, కాటేపల్లి నరేష్, అశ్వర్థ, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పుకు కట్టుబడి ఉంటాం..

## గెలుపు సాధించుకన్న బీజేపీకి శుభాకాంక్షలు.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటరమణబాబు

11 సంవత్సరాల పరిపాలన తరువాత ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటును తట్టుకుని, వందకుపైగా ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో బీజేపీ తరపున ప్రచారం చేసిన తరువాత కూడా 43.7% (బీజేపీ 45.9%) ఓట్లతో 22 సీట్లలో గెలుపు ఆద్మీ పార్టీకీ నైతిక విజయం సాధించినట్లే. ప్రభుత్వంలో ఉండి ప్రజలకు సేవచేసినట్లే, ప్రతిపక్షంలో ఉండి నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ బీసేపీ పోటీపడి చేసిన వాగ్దానలను నిలుపుకునేలా వారితో పనిచేయిపిద్దామన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందించిన ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

నియోజకవర్గంలోని కణేకల్ మండల పరిధిలోని కణేకల్ క్రాస్‌కు చిందిన పాలేగర్ రవీంద్రకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కును ప్రభుత్వ విప్ సాధనిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందరన్భంగా సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 92,573 చెక్కును అందించి, ఈ నగదును సద్వినియోగం చేసుకోవాలని బాదితులకు కాలవ సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంలో దాతృత్వం చాటుకన్న పోలీసులు.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



మృతుని భార్యకు విరాళం అందిస్తున్న పోలీసులు

ప్రజలు తప్పుచేస్తే శిక్షించడమే కాక ఆపదవస్తే ఆదుకొండంలోనూ రాయదుర్గం పోలీసులు ముందుంటామని నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో జనవరి 31వ తేదీన పట్టణంలో ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గమనించిన రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ ఆవ్యక్తిని స్థాని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిచాలని డాక్టర్‌లను కోరారు. ఆవ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందాడు. ఈ విషయం సోషియల్ మీడియాలో హల్‌చల్ కావడంతో ఆవ్యక్తి బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి పేరు వీరప్ప అని అనారోగ్యం సరిగ్గా లేక ఉన్నట్టుండి కనిపించలేదని అతని భార్య తెలిపారు. అతను అనారోగ్య కారణాల వల్ల చనిపోగా తమ స్వగ్రామం బళ్ళారికి తీసుకువెళ్ళడానికి నాకు స్థోమతలేదని మృతుని భార్య గోరున విలపించింది. వెంటనే సీఐ జయనాయక్ ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ప్రైవేట్ ఆంబులెన్స్ ఏర్పాటుచేసి దహన సంస్కారాలకు సీఐతో పాటు పోలీస్ సిబ్బంది రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని భార్యకు అందించారు. దీంతో పట్టణ ప్రజలు పోలీసులు చేసిన సహాయసహకారాలకు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలలోని బస్సుల కండిషన్‌లపై కాస్త శ్రద్ధ చూపించండి

## ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీకృష్ణ

రాయదుర్గం, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

రాయదుర్గం పట్టనంలో గల ప్రైవేట్ పాఠశాలలో ఉపయోగిస్తున్న బస్సుల యొక్క కండిషన్లపై ఆర్డీవో కార్త శ్రద్ధ చూపాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎన్.వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయం నందు ఎస్ఎఫ్ఐ నాయకుంతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్.వంశీకృష్ణ మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు కండిషన్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాతో చెలగాటం ఆడుతున్నాయని తెలిపారు. తరచూ విద్యార్థులను తరలించే బస్సుల కండిషన్ లో లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియపరిచారు. తదేవిధంగా అనేక ప్రవేశ పాఠశాలల యాజమాన్యాలు అనుభవం లేని డ్రైవర్లను ఉపయోగించుకోని బస్సులు నడుపుకుంటున్నారని దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే విద్యార్థులు ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడతాయని, కావున ఆర్డీవో స్పందించి రాయదుర్గం పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలలు ఉపయోగిస్తున్న బస్సుల యొక్క కండీషన్లను పరిశీలించాలని అదేవిధంగా నడుపుతున్న ప్రైవర్ల అనుభవజ్ఞులు కాదా అనే అంశాన్ని పరిశీలించాలని, అదేవిధంగా ప్రభుత్వ విద్య విధానాలను అనుసరించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భరత్, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ సంబరాలు...

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫిలితాల్లో బారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని టిసర్కిల్ నందు బిజెపి నాయకులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఢిల్లీ రాష్ట్రంలో బిజెపిని గెలిపించిన ఓటర్లకు కళ్యాణదుర్గం భారతీయ జనతా పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఢిల్లీలో అవినీతి అరాచకాల మితిమీరి పోవడం వలన భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టడిన్ని హర్షిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగరవేయడం సత్యమని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును నరేంద్రమోడి ప్రభుత్వం అభివృద్ధి పథంలో పయనిస్తుందని నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, దేవరాజు, గంగాధర్, సునీల్, నంజుండరావు, నరసింహమూర్తి యాదవ, నాగరాజు, శివశంకర్, సుబ్రహ్మణ్యం, వెంకటరమణస్వామి, హనుమంత రాయుడు, ప్రకాష్,కృష్ణ మనోహర్‌రెడ్డి, కార్తీక్, కిష్టప్ప, రాము, హనుమంత రాయుడు, నగేష్, పవన్, కార్తీక్,వినోద్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి కోసం లండన్ నుండి వచ్చిన లతా బాలకృష్ణన్.

కణేకల్లు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:



సమాజసేవకురాలిని సన్మానిస్తున్న మహిళలు.

యుక్త వయసులో బాగా చదువుకోవడం వలన ఏదైనా సాధించవచ్చునని లండన్ సమాజ సేవకురాలు సదా ఫౌండేషన్ లతా బాలకృష్ణన్ అన్నారు. ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అనే నినాదంతో ఏనుగు బడిగిన తరగతులను ప్రోత్సహిస్తూ, కణేకల్ మండలం అంబాపురం గ్రామం హనుమక్క వైఫ్ ఆఫ్ తిమ్మప్ప ద్వితీయ పుత్రిక జే అరుంధతి డిగ్రీ బీకాం కంప్యూటర్ అప్లికేషన్ అను విద్యార్థిని అభినందించుటకు మరియు ఉన్నత విద్యను ప్రోత్సహించి కుటుంబ బాగోగులను ఆడిగి తెలుసుకోవడానికి లండన్ నుండి సమాజసేవకురాలు సదా ఫౌండేషన్ మెంటార్ లతా బాలకృష్ణన్ వచ్చారు. ఆమెకు ఆ గ్రామ ప్రజలు సహృదయభావంతో స్వాగతించిన విద్యార్థి జే అరుంధతి కుటుంబ సభ్యులు మరియు కణేకల్ మండలం మాజీ జడ్పీటీసీ భర్త కెరటాల మల్లేష్ మరియు యర్రగుంట రంగనాథ్ స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసిన వెంకటశివుడు యాదవ్

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో



చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న వెంకటశివుడు యాదవ్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునా యుడుని అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ శనివారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్య మం త్రి తో అనంతపు రం జిల్లా లోని పలు సమస్యలను వివరించారు. అదే విధంగా పలు విషయాలపై చర్చించినట్లు వెంకట శివుడు యాదవ్ తెలియజేశారు.

## టిడిపి నుంచి పలువురి నాయకులు సస్పెండ్

శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం కుమ్మనమల పంచాయితీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శీలం పెద్దిరాజు, జి.చితంబరి, ఎస్.మనోహర్, ఎస్.సూరి, ఎస్.చిన్నపెద్దిరాజు, కె.సురేష్‌లను పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## ఆటోను ఢీ కొన్న బస్సు పలువురికి గాయాలు

కూడేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కూడేరు మండల పరిధిలోని ఆరవకూరు గ్రామం వద్ద కెఎస్ఆర్‌టిసి బస్సు ఆటోని ఢీ కొట్టిన ఘటనలో ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో గాయపడ్డ వారు ఉరవకొండ మండలం ఆమిదాలకు చెందిన వారని పోలీసులు తెలిపారు. ఆమిదాలకు చెందిన పద్మావతి అనారోగ్యం కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇందులో డ్రైవర్ గోపాల్, గాయాలపాలయ్యారని పోలీసులు సమాచారం ఇచ్చారు.

## నామమాత్రంగా దరఖాస్తులు గడువు పెంచిన కానరాని ఉత్సాహం

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవా ర్తగీత కులాలకు మద్యం దుకాణాల ఏర్పాట్లు ప్రాధాన్యత కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా గీత కులాలకు అనంతపురం జిల్లాలో 14 కొత్త మద్యం షాపులో ఏర్పాటు చేయ దానికి జనవరి 27వ తేదీనుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఇవ్వగా నామ మాత్రంగా దరఖాస్తులు అందాయి ప్రభుత్వం పునరాలోచించి ఫిబ్రవరి 8 వరకు గడువు పొడిగించి నప్పటికీ గీతకుల కార్మికులు నూతన మద్యం దుకా ణాల ఏర్పాటుకు ఉత్సా హం కనపరచలేదు. ప్రస్తుతం నడుపుతున్న దుకాణాలు చాలా మటుకు నష్టాల్లో నడుస్తుండటం ఇందుకు ప్రధాన కారణంగా కనపడుతుంది. ఎక్సైజ్ అధికారులు గీతకుల కార్మికులతో పలుదుపాలు చర్చించి ప్రభుత్వానికి చెల్లించాల్సి న ఫీజు రాయితీ వివరాలను గురించి వారికి తెలియజేసి ఎట్టకే లకు దరఖాస్తులు అందేలాగా సఫలీకృతం అయ్యారు అనంతపురం జిల్లాలోని 14 షాపులకు గాను ఇప్పటివరకు 63 దరఖాస్తులు అందాయి అత్యధికంగా గుంతకల్ మున్సిపాలిటీలో 18, అనంతపురం, గుత్తి మున్సిపాలిటీలో 11, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 10 దరఖాస్తులు రాగా గుత్తి రూరల్ రాయదుర్గం రూరల్ డి హీరేహాల్ షాపులకు ఒక్క దరఖాస్తు కూడా అందలేదు. ఈనెల 10వ తేదీన జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో ఉదయం 9 గంటలకు లాటరీ ప్రక్రియ ద్వారా కులాలకు షాపుల కేటాయిస్తామని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

## ఆదర్శ పాఠశాలల పేరుతో వేలాది పాఠశాలల రద్దు నిర్ణయంపై ఉద్యమిస్తాం - ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. నూతన ఆదర్శ పాఠశాలల విధానం పేరుతో రాష్ట్రంలోని వేలాది ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను రద్దు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్న నిర్ణయాన్ని ఏపిటిఎఫ్ అనంతపురం తీవ్రంగా ఖండిస్తోందని ప్రస్తుత పాఠశాల విద్య విధానం కంటే మెరుగైన విద్యా విధానాన్ని అందిస్తామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం వేలాది ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల మూసివేతకు తెరలేపుతోంద న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు, ఏపిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.సిరా జుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, నరేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు పుల్లయ్య సీతారాం, లక్ష్మీనారాయణ, హిమగిరి ప్రసా ద్, హనుమంతు, ఎల్లప్ప, హరినాథ్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్ అయిన ముద్దాయిలపై త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలుచేయండి

**మొదటిపేజీ తరువాయి...** చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై దృష్టి సారించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన,తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు.రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు వచ్చే విధంగా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఎస్పితో పాటు డీఎస్పీలు విజయ కుమార్, మహేష్, హేమంత్ కుమార్, ఆదినారాయణ ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, సైబర్ సెల్ సీఐ తిమ్మారెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ , డిటిఆర్‌బి సిఐ సతీష్, ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు...నాయకుల సంబరాలు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : ఢిల్లీ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుడడంతో స్థానిక బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజినయులు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ కూడలిలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోది పాలనలో దేశం అభివృద్ధి వైపు దూసుకువెళుతోందన్నారు. నరేంద్ర మోది పాలన పట్ల విశ్వాసంతో ఢిల్లీ ప్రజలు బిజెపికి అత్యధిక స్థానాలు అందించారన్నారు. 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుబోతున్నందకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ రక్షణ, సుస్థిర పాలన బిజెపితోనే సాధ్యం అని ఢిల్లీ ప్రజలు నమ్మి ఆప్ పార్టీని ఊడ్చిపడవేశారన్నారు. బిజెపి సారధ్యంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందనడంలో సందేహం లేదన్నారు. అంతకు ముందు విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు పనిముట్ల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టేట్ ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆశ్వర్థప్ప, సున్నంపల్లి రంగారెడ్డి, నాయకులు మేకల వెంకటరమణ, సురేష్, కిష్టప్ప, నాగప్ప, గోపాల్ నాయక్, అమడగూరు సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు

## ప్రజా వ్యతిరేక ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్




మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

కదిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రజా అభివృద్ధి కోసం కేటాయింపులు లేవన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు లేవన్నారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు బడ్జెట్‌లో తీసుకురాలేదని, ఆహార సబ్సిడిలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాదికంటే తగ్గిందన్నారు. ఉపాధిహామీ పథకానికి అదనంగా నిధులు కేటాయించాల్సి న ప్రాధాన్యతను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ధరల పెరుగుదల, జిఎస్‌టి పెంపుదలతో ఈ దేశ ప్రజలు భారాలను మోస్తున్నారని విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ నెల 14 నుంచి 20 వరకు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు జిఎల్ నరసింహులు, సిపిఎం నాయకులు ముస్తక్, జగన్, బాబ్‌జాన్, రామ్మోహన్, రఫి, ఉదయ్, అంజి, అఖిల్‌లు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందితో జిల్లా ఉపవైద్యాధికారి ప్రత్యేక సమావేశం

యాడికి. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

యాడికి, రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలల్లో శనివారం జిల్లా ఉప వైద్యాధికారి అనుపమ జేమ్స్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. టిబి, లెప్రసీ రికార్డులను తనిఖీ చేశారు. టిబి రోగులకు ఇంటి వద్దకే కార్యకర్తల ద్వారా మందులు వేయించాలని ఆదేశించారు. రాయలచెరువు పరిధిలో మొత్తం 12 మంది టిబి రోగులు వున్నట్లు తెలిపారు. 10వతేదీన 1-19 సంవత్సరాలోపు పిల్లలకు డీ వార్మింగ్ చేయవలెనని తెలిపారు. 5875 మంది పిల్లలు వున్నారని 30 అంగన్‌వాడి కేంద్రాలు, 25 ఎంపిపి స్కూల్స్, 5 జెడ్‌పిహెచ్‌ఎస్, 2 జూనియర్ కళాశాలలు, 5 ప్రైవేటు పాఠశాలల్లో డీ వార్మింగ్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికా రులు పరమేశ్వర్, దేవరాజన్, వైద్యసిబ్బంది శ్రీనివాసులు, రామచంద్రుడు, షబ్బీర్‌అహ్మద్, జుబేదా, రాంప్రసాద్‌గౌడ్, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



వధూవరులను గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని బొజ్జయ్య కళ్యాణమండపంతో పాటు పలు కళ్యాణమండపాల్లో శనివారం జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



: పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపాస్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా ఆయన స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సత్వరమే వాటిని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

## దేశమంతా మోడీ వెంటే..జనమంతా బిజెపి తోనే

### - బిజెపి గెలుపుపై తాడిపత్రిలో సంబరాలు

తాడిపత్రిటౌన్. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

భారతదేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో 26 సంవత్సరాల తరువాత భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడంతో తాడిపత్రి పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో బిజెపి నాయకులు శనివారం టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ఢిల్లీలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు అరాచకపాలన సాగించాయని నరేంద్రమోడి సారథ్యంలోని భారతీయ జనతాపార్టీ ఈ ఎన్నికల్లో అరాచక పాలనను అంతమొందిస్తూ అవినీతిమయమైన ప్రభుత్వ నడ్డి విరిచి అధికారం కోల్పోయేలా బిజెపి కార్యకర్తలు పనిచేశారన్నారు. ఢిల్లీలోని అనేక ముస్లిం ప్రాంతాల్లో కూడా బిజెపి అధికారంలోకి వచ్చిందని దేశ ముస్లింలు ఎప్పటికీ బిజెపితోనే నరేంద్రమోడీతోనే వున్నారనేదానికి ఇంతకంటే నిదర్శనం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం పూర్తి అయిందని వారు ఎద్దేవా చేశారు. నరేంద్రమోడి సారథ్యంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మరిన్ని రాష్ట్రాల్లో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సింగరి శ్రీరంగయ్య, సింగరి లక్ష్మీనారా యణ, అసెంబ్లీ ఇన్‌చార్జ్ రంగనాథరెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధ ర్‌యాదవ్, యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గజ్జల పృథ్వీరాజ్‌రెడ్డి, ఓబిసి మోర్చా రాయలసీమ ఇన్‌చార్జ్ రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, పట్టణాధ్యక్షులు కృష్ణమోహన్ రాజు, రూరల్ అధ్యక్షులు శేషానందరెడ్డి, జిల్లా చేనేత కన్వీనర్ నారాయణస్వామి, యువమోర్చా సింగరి రవితేజ, వేణుగోపాల్, చెన్నా రంగనా యకులు, ఓబిరెడ్డి, భీమలింగే శ్వర్‌రెడ్డి, యువరాజు, అనంత శివారెడ్డి, ఫయాజ్, నవీన్, సంజీవరాయుడు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి - డాక్టర్ శ్రీనివాసులు

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పెద్దవడుగూరు-1 బాలుర, బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే ఆహారం తినే సమయంలో హ్యాండ్‌వాష్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా సీజనల్‌వ్యాధులు, నులిపురుగుల నివారణ వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నెల 10 నుండి మార్చి 1వతేదీ వరకు 01-19 సంవత్సరాల వయసు గల వారందరికి ఆయా పాఠశాలలు, కళాశాలల్లో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారికి ఆల్‌బెండజోల్ మాత్రలను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలు ప్రేగుల్లో వుండే పురుగులను చంపుతాయని కావునా పిల్లలు రక్తహీనత, ఆకలి లేకపోవడం, అజీర్ణం, కడుపు నొప్పి, అలెర్జీ తదితర వాటి నుండి బయటపడవచ్చన్నారు. ఎంపిడిఒ, ఎంఇఒల ద్వారా 8 వేల ఆలబెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలకు పంపడం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అన్నం రాజమ్మ, ఆశా, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాసులు



పోస్టర్లను విడుదల చేస్తున్న వైద్యసిబ్బంది

## ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## అమడగూరులో బిజెపి నాయకుల సంబరాలు

అమడగూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సంబరాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

దేశరాజధాని ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయకేతనం ఎగురవే యడం పట్ల అమడగూరు మండల బిజెపి నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బస్టాం డ్ కూడలిలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఐ.రాము, బిజెపి మండల అధ్యక్షులు వేమనారాయణ, గంగులప్ప, పురుషో త్తం, వెంకటనారాయణ, తిప్పన్న, విహెచ్‌పి నాయకులు సుబ్రమణ్యం, లీలా వతి, ఆంజనేయులు, వెంకటరమణ, రామకృష్ణ, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

యాడికి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రత్యేక రథంలో స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పాత శివాలయం శ్రీపార్వతీ సమేత భోగలింగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని అర్చకులు దినేష్ ఆధ్వర్యంలో పెద్దపేట గురుస్వామి కొండయ్య అధ్యక్షతన స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథంపై వుంచి ఊరేగించారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ పురవీధుల గుండా స్వామివారిని ఊరేగించారు. పెద్దఎత్తున శివస్వాములు, భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం

యాడికి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని భోగాలకట్టలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి వద్ద నుండి శనివారం 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు గుత్తి ఎక్సైజ్ సిఐ సునీత తెలిపారు. యాడికి కోనరోడ్డులో ఓ మహిళ నుండి నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం యాడికి కుంటలో కల్లు దుకాణంలోని కల్లును పరీక్షల కొరకు శ్యాంపిల్స్ తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఇదిలా వుండగా అధికారుల వాహనం వెళుతూ వుండగా కుంటలోని అనుమతులు లేని ఓ షాపులో మందుబాబులు మందు సేవిస్తూ వుండడం విశేషం.

## ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సిఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోంది

### - ముఖ్యమంత్రి సీఎంఆర్‌ఎఫ్ విషయంలో ఎంతో హుందాగా స్పందిస్తున్నారు - సీఎం ఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



ఎమ్మెల్యే అందించిన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను చూపుతున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

క్లిష్ట సమయాల్లో ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఐదు మందికి ఆమె సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు పొందిన వారికి ఈ సాయం అందింది. ఇందులో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంగలి రామకృష్ణ రూ.73,961, అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన అన్నగిరి నారాయణస్వామికి రూ.78,819, కామారు పల్లి గ్రామానికి చెందిన బండి చంద్రశేఖర్‌కు రూ.93,162,కొడిమి రగామానికి చెందిన బ్యాళ్ల లింగమ్మకు రూ.37,030, రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామానికి చెందిన అవిలిగొండ పార్వతికి రూ.20వేల రూపాయల చెక్కులు అందజేశారు. మొత్తం రూ.3,02,972 రూపాయలు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలకు అందింది. అనంతపురం క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేయగా, వారు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్‌ఎఫ్ కింద సాయం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## విషపుద్రావనం నీరు తాగి 30 మేకలు మృతి

బెలుగుప్ప, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో బ్రాహ్మణపల్లి తాండకి చెందిన నాగరాజునాయక్‌కు 30 మేకలు విషద్రావణాన్ని తాగి మృతి చెందాయని గ్రామ పశువైద్యాదికారి తెలిపారు. వివరాల మేరకు ఆ గ్రామానికి చెందిన అనిల్‌నాయక్ తోటలో మొక్కజొన్న పీతకారి ద్రావణాన్ని కలియబెట్టి ఉంచారు. నీరు తాగడానికి మేకలు ఆ తోటకు వెళ్లాయి, ఆ ద్రావణాన్ని తాగడంతో కొంత దూరంలో మేకలు పడిపోయాయి, వెంటనే పశువైద్యాధికారులు చంద్రనాయక్, విజయ్‌కుమార్ టీకాలు వేశారు. అప్పటికే 20 మేకలు మృతి చెందాయి. మరల కొద్ది సేపటికి 10 మేకలు సైతం చనిపోయాయని తెలిపారు. బాధితుడు ప్రభుత్వం సహాయం చేయాలని వేడుకున్నారు.

## గిరిజనుల ప్రాథమిక హక్కులు, అధికారాలకు సంపూర్ణ న్యాయం చేయాలి

### రాష్ట్ర ఎస్‌టి కమీషన్‌మెంబర్ వడిత్యా శంకర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీ కమిషనర్ మెంబర్, వడిత్య శంకర్ నాయక్

చెన్నె కొత్తపల్లి, ఫిబ్రవరి 08(ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్ని ప్రాథమిక హక్కులు కల్పించిందని అట్టి హక్కులు ఎవరైనా కాలరాయాలని చూస్తే సాహించేది లేదని రాష్ట్ర ఎస్‌టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు, శనివారం చెన్నేకొత్తపల్లి మండలం గిరిజన తాండ మేకే నాయక్ తాండ, గంగినే పల్లి తాండ గ్రామాల ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు, ఇప్పటికీ ఇక్కడున్న గ్రామీణ ప్రాంతాలలో వీరికి భూ సమస్యలు అనేకం ఉన్నాయని వాటిని స్థానిక తహసీల్దార్ పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా బంజారా, సుగాలి, జాతుల వారికి గిరిజన గ్రామీణ ప్రజలకు ఆయా శాఖల అధికారులు వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.శనివారం ఆయన గిరిజనుల హక్కులు గురించి ఈ సమావేశం లో వివరించారు. గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ఉందని తాండ గిరిజనుల సమస్యలు గురించి ప్రధానముగా దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలన్నారు. అలసత్వం వహిస్తే కమీషన్ తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఏ. సురేష్ కుమార్, ఎమ్‌పిడిఓ శివ శంకరప్ప, ఆర్ఐఎమ్. నరసింహా మూర్తి, ఇంకా వివిధ శాఖల అధికారులు ఆర్ డబ్లయు ఎస్‌ఎపిఎస్‌పిడిసిఎల్, సచివాలయం సిబ్బంది, ఐసిడి ఎస్, మెడికల్ హెల్త్, పోలీస్ శాఖ తదితర శాఖలవారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నత్తనడకన అభివృద్ధి పనులు..!

**మొదటిపేజీ తరు వాయి...** కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. అయితే కళాశాలలో పేయిం టింగ్, టాయిలెట్ల మరమ్మతులు, కొత్తవి నిర్మాణం, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు, తల పులు, కిటికీల మార్పు తదితర పనులు దాదాపు 4 నెలల క్రితం ప్రారంభం కాగా ఇప్పటివరకు కళాశాలకు చెందిన ఒక బ్లాక్‌కు రంగులు వేసే పనులు మాత్రం పూర్తీ కాగా మిగిలిన పనులు మందకొడిగా కొనసాగుతున్నాయి. పనుల కాంట్రాక్టు దక్కిం చుకున్న కాంట్రాక్టర్ ఎక్కువ మంది సిబ్బందిను పురమా యించకుండా అరకొర సిబ్బందితో పనులు చేయిస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. అంతే కాకుండా పనుల పర్యవేక్షణ కూడా నామ మాత్రమేనని స్పష్టమవుతోంది. పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా చూడాల్సి న బాధ్యతను ఆర్‌అండ్‌బీ అధికారులు విస్మరిస్తున్నారన్న విమర్శలున్నాయి. అధికారులు చుట్టపు చూపుగా వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చి వెళు తున్నారుతప్ప దగ్గరుండి పనులను పర్యవేక్షించడంలేదని తెలుస్తోంది. పనుల తీరు ఇలాగే కొనసాగితే వచ్చే విద్యా సంవత్స రం ప్రారంభమైనా పనులు పూర్తీ కావడం కష్టమేనని స్పష్టమౌతోంది. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి పనులు వేగంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

**ఆర్‌అండ్‌బీ జేఈ వివరణ :** పనుల నత్తనడకన జరుగుతున్న విషయమై ఆర్‌అండ్‌బీ జేఈ కావ్యను ప్రభాతవార్త వివరణ కోరింది. దీంతో జేఈ మాట్లాడుతూ పనులు వేగంగా, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకుంటామని సివిల్ పనులు పూర్తీ కావడానికి మరో నెల రోజులు సమయం పడుతుందని అన్నారు.



ప్లంబింగ్ పనులు జరుగుతున్న దృశ్యం

04ATP08_04ATP08.qxd 08-02-2025 PM 10:27 Page 1



# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా టిడిపి గ్రీవెన్స్

## - ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఫిర్యాదుల స్వీకరణ - అర్బన్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు దాదాపు 30 అర్జీలు - రోడ్లు, డ్రైనేజీలు, చెత్త, ఇళ్ల పట్టాలపై అర్జీలు - ప్రతి సమస్యను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కరిస్తారన్న నాయకులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్ సాగింది. ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో అర్బన్ టిడిపి కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మినరసింహులు, పరమేశ్వర్, కొంనద్న టిడిపి నాయకులు అర్జీలను స్వీకరించారు. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. కొన్నింటిపై అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా రోడ్డు సరిగ్గా లేదని, చెత్త ఎత్తడం లేదని, డ్రైనేజీలు తీయడం లేదని ఇళ్ల పట్టాలు కావాలని ఇలా పలు రకాల సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు ఈ గ్రీవెన్స్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నామని వీటన్నింటినీ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో పరిష్కారం చూపిస్తామని వారు స్పష్టం చేశారు. అర్బన్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరి ష్కారా నికి ఇది మంచి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంగా తేజస్విని, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, ఈడిగ నాగభూషణం తదిత రులు పాల్గొన్నా .



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

## - పోటీలో పాల్గొన్న 30 నుంచి 100 సంవత్సరాల క్రీడాకారులు - 600 మందికి మెడల్స్, సర్టిఫికెట్ల ప్రధానం

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 43వ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 2024-25 వార్షికోత్సవ పోటీలు శనివారం స్థానిక పిటిసి గ్రౌండ్స్‌లో ఉదయం ఘనంగా నిర్వహించారు. ఇందులో వాకింగ్ 300, 400 మీటర్స్ 3కె రన్, 5కె వాక్ రన్, జావలిన్ త్రో షాట్‌పుట్, డిస్క్‌త్రో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన పురుషులు, స్త్రీలు 30 సంవత్సరాల నుంచి 100 సంవత్సరాలు ఉన్న క్రీడాకారులు ఈ పోటీల్లో భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఐఎంఎ ప్రెసిడెంట్ కొండయ్య, మా అసోషియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సుధాకర్ బాబు, ప్రెసిడెంట్ లక్ష్మిపతిరాజు, స్టేట్ సెక్రెటరీ సైకం రాంప్రసాద్, జిల్లా సెక్రెటరీ సికందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు దాదాపు మొదటి రోజున 600 మందికి మెడల్స్, సర్టిఫికెట్లు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మీనాక్షమ్మ రవికాంత్ రమణ, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రర్ సుధాకర్‌బాబు చేతు ల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జి ల్లాలో రాష్ట్రస్థాయి గొప్ప క్రీడా పోటీల ద్వారా మాస్టర్ అథ్లెటిక్స్ అసోషియే షన్ అనంతపురం వారు నిర్వ హించడం చాలా శుభపరిణామం అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసా న్ని ఆరోగ్యవంత జీవితాన్ని జీవించడానికి ఈ అసోషియేషన్ చేస్తున్న కృషిని వచ్చిన అతిథులు కొనియాడారు. అదే విధంగా సాయంత్రం సప్తగిరి సర్కిల్ నుంచి టవర్‌క్లాక్ వరకు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం భారీ ర్యాలీను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోషియేషన్ సభ్యులు సుంకర రమేష్, గోళ్ల భాస్కర్, నాగ శివ, సతీష్, నందిత తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



మెడల్స్‌ను, సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న దృశ్యం

# ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలు అరెస్టు

## - పలు వెండి ఆభరణాలు, వస్తువుల స్వాధీనం - వివారలను వెల్లడించిన రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు

రాప్తాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఇటీవల ఆలయాల్లో జరుగుతున్న దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారడంతో ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పీ వెంకటేశ్వర్లు సారథ్యంలో ఈ కేసులను ఛేదించారు. ఈ సందర్భంగా శనివారం రూరల్ డిఎస్పీ ఆఫీస్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి రూరల్ డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రాత్రి, పగటి పూట గస్తీలు తిరుగుతుండగా నలుగురు పట్టుకుని అరెస్టు చేసి, న్యాయస్థానం ఎదుట హాజరుపెట్టడమైందన్నారు.

**ముద్దాయి వివరాలు :** ఎ1 కూరుపాటి సాయి కుమార్ (27) తండ్రి కె.శివశంకర్‌నాయుడు, నేను కమ్మ కులం, అనంతపురం రూరల్ మండలం కురుగుంట్ల గ్రామం, సునీతమ్మ వాటర్ ప్లాంట్ దగ్గర

ఎ2 కనుముక్కల చాంద్‌బాషా (29) తండ్రి కె.బాబావలి, అనంతపురం రూరల్ మండలం అక్కమ్మపల్లి గ్రామం, వైఎస్ఆర్ కాలనీ, ఎ3 షేక్ సర్దాం వలి అలియాజ్ సిద్దాం (25) తండ్రి జాఫర్‌వలి అనంతపురం రూరల్ మండలం ఎ.నారాయణపురం ఇందిరమ్మ కాలనీ, ఎ4 భగవాన్‌సాధిక్‌బాషా (29) తండ్రి బి.అల్లాబకాష్ ఎల్‌బి నగర్, బళ్లారి బైపాస్ అనంతపురం టౌన్.

**నేరముల వివరాలు, పోలీస్‌స్టేషన్‌లు :** శింగనమల పోలీస్‌స్టేషన్ ఇలాకలోని శింగనమల చెరువు వద్ద ఉన్న ఆంజినేయస్వామి దేవాలయం, దుర్గమ్మ గుడిలో బి.గురుగుంట్ల గ్రామంలో చౌడేశ్వరి గుడిలో అనంతపురం రూరల్ పిఎస్ పరిధిలోని గోల్డ్‌పల్లి గ్రామంలో ఉన్న గంగమ్మ గుడిలో, ఆత్మకూర్ పిఎస్ పరిధిలోని పి.యాలేరు గ్రామంలోని అక్కమ్మ దేవాల యంలో, నార్పల పిఎస్ పరిధిలోని నడిమిదొడ్డి గ్రామంలోని శ్రీకుంటాలమ్మ గుడిలో.

ఆరు దేవాయాలకు సంబంధించి ముద్దాయిల దగ్గర స్వాధీనం చేసుకొన్న వస్తువులు వివరాలు : వెండి కొర మీసాలు, వెండి కన్నులు, బంగారు గిన్నె బొట్టు, ఒక వెండి కిరిటం, నాలుగు వెండి గొడుగులు, వెండి కిరీటం, వెండి చెవి, వెండి మీసం, వెండి కనుబొమ్మ, వెండి కన్ను, వెండి రాముడు పదకం, వెండి మొలతాడు, వెండి పాదుకులు, అమ్మవారికి సంబంధించిన వెండి ముఖం, వెండి కిరీటం, వెండి గొలుసు, రెండు పెద్ద గొడుగులు, పది చిన్న గొడుగులు, ఒక నాగభారణం, రెండు చిన్న పడిగాలు, ఒక వెండి ముఖ కవచం, రెండు వెండి గొడుగులు, వెండి మీసాలు, కనుబొమ్మలు.

.తెలిపినటువంటి నలుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసలై, వారి యొక్క వ్యసనాలకు, జలసాలకు, డబ్బులు సులభంగా సంపాదించాలనే ఉద్దేశ్యంతో చుట్టుపక్కల ఉన్న దేవాలయాలను గత ఆరు నెలల నుంచి రెక్కీ చేసి, అందులో ఉన్న విలువైన ఆభరణాలను దొంగిలించి వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రాత్రి, పగటి పూట గస్తీలు తిరుగుతుండగా పై నలుగురు పట్టుబడటం జరిగింది. వారందరిని అరెస్టు చేసి, న్యాయస్థానం ఎదుట హాజరుపెట్టడమైందన్నారు.

**అరెస్టు చేయడంలో పాల్గొన్న సిబ్బంది వివరాలు :**

శింగనమల సిఐ జి.కౌలుట్లయ్య, గార్లదిన్నె, నార్పల, సిబ్బంది ఫరూక్, నాగేష్, రాజేష్, ధనూ, యూనుష్, షెలు పాల్గొన్నారు.





స్వాధీనం చేసుకున్న వాటితోపాటు వివరాలను వెల్లడిస్తున్న రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు

# భక్తి అంటే దేవుడికి అందరం కృతజ్ఞతలు తెలుపుకోవటం

## భగవద్గీత పఠనంతో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది - మైసూర్ దత్తపీఠం ఉత్తరాధికారి స్వామి శ్రీ దత్త విజయానందతీర్థ - శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం మండపం ప్రారంభం

పామిడి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త

దేవుడు మనకు ప్రతిదీ (నీరు చెట్టు ఆహారం) ఉచితంగా అందిస్తున్నాడని అందువల్ల వాటన్నింటికీ రుణం తీర్చుకోవాలని భక్తి అంటేనే మనందరం దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకోవటం అని మైసూర్ దత్తపీఠం ఉత్తరాధికారి స్వామి శ్రీ దత్త విజయానందతీర్థ పేర్కొన్నారు. స్థానిక శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం నందు దాతల సహకారంతో నిర్మించిని మండపాన్ని శనివారం శ్రీ దత్త విజయానందతీర్థ ప్రారంభించి శిలాఫకాన్ని ఆవిష్కరించారు. దత్తాత్రేయ, నవగ్రహ, కార్యసిద్ధి ఆంజనేయస్వామి, నాగులు, గణపతి లకు విశేష అర్చలు చేపట్టి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీ దత్త విజయానందతీర్థ మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రతిఒక్కరికీ ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి నిత్యం భగవద్గీత పఠనం చేయాలని తెలిపారు. శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం చాలా శక్తివంతమైనదని యోగా ధ్యాన ప్రక్రియలు, భగవద్గీత పఠనానికి చక్కటి అనువైన ప్రదేశం అని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ ప్రతిష్టించిన ఈ ప్రదేశాన్ని సందర్శించి ఇక్కడ 10 నిమిషాలు గడుపగలుగుతే అనుకున్న కోరికలన్నీ నెరవేరు తాయని అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ను పాటిస్తూ సూర్యోదయం మునుపే స్నానాదులను ముగించి సూర్యన మస్కారాలు గావించి ఆరోగ్యమైన జీవనం సాగించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, దాతలు శ్రీ దత్త విజయానందతీర్థను సత్కరించగా ఆయన భక్తులకు విశేష పీఠ కంక ణాలను అందజేయటంతో ఆక్కడి ప్రాంతం దత్తనామంతో మార్మోగింది. అంతకు ముందు ఆలయ కమిటీ నిర్వాహకులు ఎం.ఎస్.ఎం.శ్రీధర్, ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి శ్రీ దత్త విజయా నందతీర్థకు ఘనస్వాగతం పలికారు.



మాట్లాడుతున్న శ్రీ దత్త విజయానందతీర్థ



భక్తులకు విశేష పీఠ కంకణాలను అందజేస్తున్న శ్రీ దత్త విజయానందతీర్థ

# నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ది నెక్స్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ గెలుచుకునేది ఎవరు..?

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్దమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరి స్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16 దినెక్స్ట్ సింగిల్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగిల్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో ఈ సీజన్ కు ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరి స్తుండగా ప్రముఖ సంగీత దర్శకుడు కోటి జైశ్రీ శైలజ పాటల రచయిత కాసర్ల శ్యామ్ నిర్నే తలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్రబృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయిపల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్‌సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్‌కి హాజరై ఫైనలిస్ట్‌లో ఉత్సాహం నింప నున్నారు. ప్రముఖగాయని మంగ్లీ ప్రత్యేకప్రద ర్శన ఇవ్వగా, సీనియర్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయి కిర ణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీ పడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్‌తో పాటు పది లక్షల నగదుని కూడా గెలుచుకో నున్నారు. హోరా హోరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ గ్రాండ్ ఫినాలే మీ జీతెలుగులో మాత్రమే..




ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ పోస్టర్

# వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దగ్గుపాటి ప్రసాద్ ఇతరులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అనపర్తి శాసనసభ్యులు నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి కుమారుని వివాహానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ హాజరయ్యారు. శనివా రం హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో జరుగగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు హోం శాఖ మం త్రి వంగలపూడి అనిత, మడక శిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజులతో కలిసి వివాహ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వదించారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు బుక్కరాయ సముద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదు వుచున్న విద్యార్థులు బాలుర విభాగం నుండి ఎన్.చరణ్,బాలికల విభాగం నుండి సంధ్య,పల్లవి ఎంపికై రాష్ట్రస్థా యిలో ఈ నెల 9 నుంచి 11 వరకు కాకినాడ జిల్లా పిఠాపురం నందు జరిగే ఈ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఎంపికై యినట్లు పిఇటి గోపాల్‌రెడ్డి తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యా యురాలు వసుందర,పిడి లలిత క్రీడాకారులను అభినందించి విజయంలో తిరిగిరావాలని ఆకాంక్షించారు.



రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైయిన విద్యార్థులు

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యూత్ క్లబ్స్‌కు స్పోర్ట్స్ కిట్ వితరణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర అనంతపురం అనుబంధ యాక్టివ్ యువజన సంఘాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరీష్‌కుమార్ యాదవ్ ఫౌండేషన్ ఛైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్‌కుమార్, జయ మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్య సౌమ్య, లహరి, యువజన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి, అలాగే ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలను కలిగి ఉండి రాజకీయాలలో రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ సభ్యులు అంబరీష్, ప్రవీణ్‌నాయక్, కార్తిక్, శ్రీనాథ్, ఎన్‌సిసి కాడేట్లు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.



వితరణ చేసిన స్పోర్ట్స్ కిట్స్‌తో క్రీడాకారులు

# తూతూ మంత్రంగా సాగిన సర్వసభ్య సమావేశం

కూడేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల అభివృద్ధి కొరకు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంపై స్థానిక మండల ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి నారాయణరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. గ్రామాల ప్రతి నివేదికతతోపాటు, అభివృద్ధికి అండగా నిలిచే సమావేశంలో తూతూ మంత్ర ంగా అధికారులు హాజరవ్వడం సరికాదని ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. అధికారుల తీరులో మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. మండల అధికారిగా ఉన్న ఎంపిడిఓ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పట్టుబట్టారు. ఎంపిడిఓ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మండల సర్వ సభ్య సమావేశానికి అసలెందుకు అధికారులు హాజరు కాలేదని సభ్యులేవాళ్లలో వాళ్లే మాట్లాడుకున్నదేమిటంటే రెండవ శనివారం అన్ని ప్రభుత్వ కార్యాల యాలకు సెలవు కాబట్టి సెలవు రోజుల్లో సమావేశం నిర్వహించడం ఏంటని అందుకే అధికారులు హాజరు కాలేకపోయారని అందులోను ఎంపిడిఓ ప్రయాగ్‌రాజ్‌లో జరుగు తున్న కుంభ మేళకు కుటుంబ సభ్యులతో వెళ్లడానికి సెలవు రోజైనా నిర్వహించాలని అదే పనిగా సమావేశం నిర్వహించడం జరిగిందని సమాచారం బయటకు వచ్చింది. దీనిపై నానా రకాలుగా సభ్యుల్లో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు తుప్పటి అశ్విని వైస్ ఎంపిపిలు దేవా, సుబ్బమ్మ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




కూడేరు02: సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

# అండర్ పాస్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జాతీయ రహదారి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

శింగనమల మండల కేంద్రంలోని మరువకొమ్మ వద్ద జాతీయ రహదారిని కలిపే అండర్ పాస్ రోడ్డు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జాతీయ రహదారుల అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. గత నెల రోజుల క్రితం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మరువకొమ్మరోడ్డు కనుమరుగు కాకుండా చూడాలని, జిల్లా కలెక్టర్, హైవే అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ నేపథ్యంలో హైవే అధికారులు స్పందించి మరువకొమ్మ రోడ్డుకు అనుసంధా చేసే క్రమంలో హైవే రోడ్డులో అండర్‌పాస్ రోడ్డు ఏర్పాటు గురించి పై అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని వారు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి తెలిపారు. ఈ సమావేశంలో శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి

కూడేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కూడేరు గ్రామ పంచాయితీ పరిధజలోని కదదరకుంట గ్రామానికి చెందిన వడ్డే జానకినాథ్ కూతురు వివాహానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లాప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి, ఆయనతోపాటు టిడిపి మండల ప్రధాన కార్య దర్శి గుండా శివయ్య పుట్టా నరేష్, టిడిపి నాయకులు ఇప్పేరు మాజీ డీలర్ శివ, వడ్డే తిమ్మప్ప, కూడేరు మాజీ సర్పంచు ఓబుళపతి, వడ్డే నాగేంద్ర, పెద్దన్న, మంగళ రామాంజినేయులు, పాలు వీర తదితరులు పాల్గొన్నారు.



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

# మందకృష్ణ మాదిగను ఘనంగా సత్కరించిన ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో హిందీ సేవాసదన్ వ్యవ స్థాపకుడు, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయి మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి శాలువ, హారంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు పొందడం ఇది మాదిగలకు దక్కిన గౌరవంతోపాటు నికార్సైన సామాజిక ఉద్యమకారులకు దక్కిన గౌరవమని, తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఆరోగ్యశ్రీ పథకం రావడానికి ఆయన ఉద్యమ ఫలితమేనని, మాదిగల సమస్యలతోపాటు ఇతర ప్రజా సమస్యలపై ఆయన పోరాటం అభినందనీయమని తెలిపారు.



మందకృష్ణను సత్కరిస్తున్న ఎస్.గైబువల్లి

# శ్రీబాలాజీ ఎంబిఏ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేటలో గల శ్రీ బాలాజీ ఎంబిఎ కళాశాలలో 11వ తేది మంగళవారం డి మార్ట్ అనే బహుళజాతీయ కంపెనీ హైదరాబాద్ వారిచే ప్రాంగణన ఇయామాలు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంగణ నియామకాలకు ఎంబిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యా ర్థిని విద్యార్థులు అర్హులని, ఇందుకు కూడా ఫైనాన్స్, హెచ్ఆర్, మార్కెటింగ్ తప్పకుండా కలిగి ఉండవలెనని, ఈ ప్రాంగణ నియామకాలకు విద్యార్థులు తమ బయోడేటాతోపాటు ఒక పాస్ పోర్ట్ ఫోటోతో ఉదయం 7 గంటలకు శ్రీ బాలాజీ పిజి కాలేజీ ఎంబిఏ కళాశాలకు హాజరు కావలెనని, రాత పరీక్ష, మౌకిక పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతారని, ఎంపిక కాబడిన వారు హైదరాబాద్ కేంద్రంగా డీమార్ట్‌లో హెచ్ఆర్ మేనేజర్‌గా నియమిం చబడుతారని, వార్షిక వేతనం 3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# హస్తినాలో రెపరెపలాడిన కాశాయ జెండా

## - గల్లీ నుంచి ఢిల్లీ దాకా బిజెపి సొంతం

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో

దేశ రాజదాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మకమైన ఎన్నికల విజయాన్ని అందుకున్నందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక టవర్‌క్లాక్ దగ్గర విజయోత్సవ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. భారతీయ జనతా పార్టీ నరేంద్రమోదీ నాయకత్వం మీద నమ్మకంతో అభివృద్ధిని ఆశిస్తూ స్కాముల నుంచి విముక్తి కోరుతూ ఢిల్లీ ప్రజలు భారతీయ జనతాపార్టీకి ఓటు వేసి అద్భుతమైన విజయాన్ని అందించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య, కడప జిల్లా ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, మహిళ మోర్చ నాయకురాలు గీతామాధురి, వీరాంజినేయులు, నాగేంద్ర మండల అధ్యక్షులు చిత్రాల రాజేష్, లక్ష్మణ్, చంద్రమోహన్, చిరంజీవి, పవన్ దర్శన్, అంజిబా బు, సాకే శివశంకర్, వెంకటేష్, వివేక్, గంగా రాజేష , మనోహర్, మల్లీశ్వ రి, అనంతకుమారి, నాగరాజు, చక్రధర్, రవి తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న బిజెపి నేతలు

# గర్భవతులకు భోజన సౌకర్యం ఏర్పాటు

శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచన మేరకు బిసి హాస్టల్ వార్డెన్ మస్తాన్, సాయి చైతన్యలు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. గర్భవతులకు భోజనం ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది దివ్య, శైలజా, సి.వెంకటేష్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

# కర్ణాటక డీజల్ పెట్రోల్ అమ్మకాలను నియంత్రించండి



సిఐ యుగంధర్‌కు విన్నవిస్తున్న దృశ్యం.

పామిడి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త

కర్ణాటక డీజల్ పెట్రోల్ క్రయ విక్రయాలను నియంత్రిం చాలని ఇండియన్ ఆయిల్, భారత్ ఇం దుస్తాన్, నయారా కంపెనీల ని ర్వాహకులు శనివారం సిఐ యు గంధర్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు. కొందరు కర్ణాటక ప్రాంతం నుండి డీజల్ పెట్రోల్‌ను కొనుగోలు చేసి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని తెలిపా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబం దనలను పాటించకుండా కర్ణాటక ప్రాంతం డీజల్ పెట్రోల్‌ను ఇక్కడ విక్రయిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.